PUMA SE, PUMA WAY 1, D-91074 Herzogenaurach

FOREVER FASTER PUMA

# ప్రవర్తనా నియమావళి

**Puma మానవ హక్కులను గౌరవిస్తుంది. మేం పని చేస్తున్న సమాజాలతోనూ, మా సరఫరా గొలుసులోని అందరు భాగస్వాములతోనూ మా నడవడిని ఈ గౌరవం నిర్దేశిస్తుంది.**

**PUMA పర్యావరణాన్ని గౌరవిస్తుంది. మా సంస్థ మరియు మా సరఫరా గొలుసు సంస్థలు పర్యావరణంపై చూపే ప్రభావాన్ని నిరంతరం జాగ్రత్తగా నిర్వహించడానికీ, ఆ ప్రభావాన్ని తగ్గించడానికీ, సరైన విధంగా నివేదించడానికి మేం కట్టుబడి ఉన్నాం.**

**Puma ప్రవర్తనా నియమావళిలో ఈ రెండు కట్టుబాట్లూ బహిరంగంగానూ, పారదర్శకంగానూ వ్యక్తపరచబడి ఉన్నాయి.**

**మా ఉద్యోగులందరూ, సరఫరాదారులు అందరూ, మరియు వారి ఉప గుత్తేదార్లు అందరూ ఈ ప్రవర్తనా నియమావళికి సంపూర్ణంగా అనుగుణంగా నడుచుకోవాలి. భేదాలు, సంఘర్షణలు ఏర్పడిన సందర్భంలో అత్యున్నతమైన ప్రమాణం వర్తిస్తుంది.**

## ఉద్యోగ సంబంధం

కార్మికులను గౌరవించే; మరియు జాతీయ అంతర్జాతీయ కార్మిక/సాంఘిక భద్రత చట్టాలకూ, నియంత్రణలకూ అనుగుణంగా వారి హక్కులను రక్షించే కనీస బాధ్యత గల మా సంస్థ ఉద్యోగ సంబంధ నియమనిబంధనలను విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ స్వీకరించి అనుసరిస్తారు.

## బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదు

విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ 15 ఏళ్ళకు గానీ, స్థానికంగా అమలులో ఉన్న కనీస ఉద్యోగ వయసుకు గానీ, నిర్బంధ విద్య పూర్తి కావడానికి అవసరమైన కనీస వయసుకు గానీ, పై మూడింటిలో గరిష్టమైన వయసుకు తక్కువ వయసు గల ఎవరినీ ఉద్యోగంలో చేర్చుకోకూడదు.

## సురక్షితమైన పని వాతావరణం

విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ తప్పనిసరిగా సురక్షితమైన, పరిశుభ్రమైన పని వాతావరణాన్ని ఉద్యోగులందరికీ అందించాలి. పని స్థలంలో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్నీ చర్యలూ విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ తీసుకోవాలి. మంచి ఔద్యోగిక ఆరోగ్యాన్నీ, సురక్షిత పద్ధతులనూ ప్రోత్సహించాలి.

## సంఘం ఏర్పాటుకు & సమష్టి బేరసారాలకు స్వేచ్ఛ

సంఘాలూ, ఇతర పని/పరిశ్రమ సంబంధ సంఘాల్లో చేరడం ద్వారా సమష్టి బేరసారాలు నెరిపేందుకు కార్మికులకు గల హక్కును విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ హామీ ఇవ్వాలి. వేధింపులూ, జోక్యం, ప్రతీకార ధోరణి లేకుండా ఈ హక్కులు ఇవ్వాలి.

## వివక్ష ఉండకూడదు

విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ వారి ఉద్యోగులెవరి మీదా వివక్ష ప్రదర్శించకూడదు. ఉద్యోగులందరూ మతం, వయసు, లింగం, గర్భం, వైవాహిక స్థితి, శారీరక వైకల్యం, జాతీయత, జాతి, జాతి మూలాలు, రాజకీయ దృక్పథం, లైంగిక దిశ మొదలైన అంశాలకు నిమిత్తం లేకుండా గౌరవంతోనూ, సమానత్వంతోనూ చూడబడతారు.

## నైతిక వ్యాపార ఆచరణలు

సరఫరా గొలుసులో గానీ, తన సొంత కార్యకలాపాల్లో గానీ PUME SE అవినీతిని సహించదు.

## ఆత్మౌన్నత్యం మరియు గౌరవం

సరఫరా గొలుసులోని సంస్థల్లో వేధింపు, శారీరక శిక్ష మరియు శారీరక, లైంగిక, మానసిక, లేదా మౌఖిక వేధింపులను Puma సహించదు. విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ నిర్బంధ చాకిరీ, ఒప్పంద చాకిరీ, లేదా వెట్టి చాకిరీ వంటి ఎట్లాంటి బలవంతపు పని విధానాలకూ పాల్పడకూడదు.

## న్యాయమైన పరిహారం

కార్మికుని కనీస అవసరాలకూ, కొంత ఇతర ఖర్చులకూ సరిపోయే విధమైన పరిహారానికి (జీతానికి) ప్రతి కార్మికునికీ హక్కు ఉంది. యజమాని/సంస్థ తప్పనిసరిగా కనీస జీతభత్యాలను, లేదా తగిన స్థానిక తత్కాలిక వేతనం (ఏది ఎక్కువో అది) తప్పకుండా ఇవ్వాలి. వీటితో పాటు వేతనాలకు సంబంధించిన అన్ని చట్టపరమైన అంశాలకూ లోబడి, చట్టం/ఒప్పందం ప్రకారం ఇతర ప్రయోజనాలను కూడా అందించాలి.

ఎక్కడైతే పరిహారం కార్మికుని కనీస అవసరాలకూ/ కొంత ఇతర ఖర్చులకూ సరిపోని స్థాయిలో ఉంటుంది, యజమాని/సంస్థ తగిన వాటాదారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా కనీస అవసరాలకూ/కొంత ఇతర ఖర్చులకూ సరిపోయే వేతనం అందేలా చూడాలి.

## అధికమైన పని గంటలు ఉండకూడదు

విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ తమ ఉద్యోగుల చేత స్థానిక చట్టాలకు లోబడి సాధారణ పని వారంతో పాటు గరిష్టమైన ఓవర్ టైమ్ కన్నా ఎక్కువ పని చేయించకూడదు. సాధారణ పనివారం అంటే – ప్రతి 7 రోజులకూ గరిష్టంగా 48 గంటల పని, ఒక రోజు సెలవు.

అసాధారణ పరిస్తితి ఐతే తప్ప సాధారణ పనివారం, ఓవర్ టైమ్ కలిపి ఏ పరిస్థితుల్లోనూ 60 గంటల కన్నా తక్కువ ఉండాలి. ఓవర్ టైమ్ స్వచ్ఛందంగా ఉండాలి, మరియు సాధారణం కన్నా అధికమైన వేతనం ఇవ్వాలి. ఓవర్ టైమ్ ను నిరంతరం కోరకూడదు.

## పర్యావరణాన్ని గౌరవించండి

విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ స్థానిక పర్యావరణ రక్షణ చట్టాలనూ, లేదా అంతర్జాతీయ పరిశ్రమల ప్రమాణాలనూ (ఏది ఎక్కువ ఐతే అది) పాటించాలి. విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ తప్పనిసరిగా పర్వారణంపై వారి ప్రభావాన్ని గుర్తించి, క్రమంగా తగ్గించుకునే ప్రయత్నం చెయ్యాలి.

| ప్రాంతం | టెలిఫోన్ | భాషలు |
|---|---|---|
| ఆగ్నేయ ఏషియా | +84 989385612<br>+628 11 227 2143 | |
| దక్షిణ ఏషియా | +880 1708469256 | |
| తూర్పు ఏషియ | +86 13622884924 | |
| అమెరికాస్ | +503 77871132 | |
| యూరప్, మధ్య ప్రాచ్యం మరియు ఆఫ్రికా | +49 15114743876<br>+90 532 483 6685 | |

విక్రేతలూ, వారి ఉప గుత్తేదార్లూ వారి వ్యాపారాలు పరిశీలనకూ పరీక్షణకూ లోబడి ఉంటాయని అంగీకరిస్తున్నారు. ఉప గుత్తేదార్లు అందరూ PUMA చేత అంగీకరించబడి ఉండాలి. తమ ఉప గుత్తేదార్లు ఈ ప్రవర్తనా నియమావళిని పాటించే బాధ్యతను విక్రేతలు స్వీకరించాలి.

ఈ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు తేలిన ఏ సంస్థతోనైనా వ్యాపారం నిలిపివేయగల అధికారం PUMA SE కి ఉంటుంది.

ఈ నియమావళికి, దాని అమలుకూ, సంబంధించిన అన్ని సందేహాలు, విచారణ, ఫిర్యాదులు, సలహాలు sustain@puma.com కి పంపండి. లేదా మీ స్థానిక PUMA సస్టెయినబిలిటీ బృందాన్ని సంప్రదించండి.

V. 06. 2016